# రూపాయి చెట్టు

సలీం




విజయవాడ-హైద్రాబాద్ హైవే మీద విజయ వాడకు సుమారు నలభైకిలో మీటర్ల దూరంలో ఉన్న ఎస్టీడీ బూత్‌లో దాని యజమాని రమేష్ అసహ నంగా కూచుని ఉన్నాడు.

అరనిమిషానికోసారి బుయ్యిమని శబ్దంచేస్తూ విజయవాడవైపుకో, హైద్రాబాద్ వైపుకో దూసు కెళ్తున్న లారీలు, మోటారు వాహనాలు, అతనిలోని అసహనాగ్నిలో ఆజ్యం పోస్తున్నాయి. అతను వూహించిందో ఆశించిందో జరగనప్పుడు కలిగే నిస్పృహ అతనిలో... సెల్ ఫోన్లు వచ్చాక ఎస్టీడీ బూత్ వల్ల వచ్చే ఆదాయం పడిపోయింది. టాటా సెల్యులార్ వాళ్ళు ఆ హైవేనంతా తమ కాల్ పరిధిలోకి తెచ్చుకున్నాక ఒక చేత్తో స్టీరింగ్ తిప్పుతూ, మరో చేతితో బుల్లి సెల్యులార్ పట్టుకుని విలాసంగా మాట్లాడే వాళ్ళు తప్ప బూత్ దగ్గర ఆగి ఎస్టీడీ చేసేవాళ్లే కరువైపోయారు.

ఆర్థిక ఇబ్బంది అతన్ని కుదురుగా కూర్చోనివ్వటం లేదు. ఆలోచనలతో మెదడు అతలాకుతలమైపోతోంది. ఇరవై రోజుల క్రితం గామోసు ఒక్కసారిగా వెయ్యిరూపాయలు చేతిలో పడ్డాయి. శ్రమా గిమా ఏం లేదు. ఒక్క ఫోన్ కాల్... అంటే రూపాయి పావలా ఖరీదు చేసే ఒక్క ఫోన్ కాల్ వల్ల తన చేతిలో పది వందరూపాయలనోట్లు గువ్వపిట్టల్లా వాలి ఒరిగిపోయాయి. ఇంకొక్క ఛాన్స్ అలాంటిది తగిలితే చాలు - ఈ నెలకు సరిపోద్ది.

రమేష్ కళ్ళు విప్పార్చి డేగలా రోడ్డు కన్పించేంతమేరా ఆ చివరి నుంచి ఈ చివరి వరకూ సర్వే చేశాడు.


రోడ్డు ఆహారాన్ని మింగిన కొండచిలువలా స్తబ్దుగా పడుకుని ఉంది. వాహనాలు ఆహారకుహ రంలోకి జారిపోతున్న కుందేలుపిల్లల్లా ఉన్నాయి.

రమేష్‌కి పిల్లాడి అనారోగ్యం గుర్తొచ్చింది. వాడికి నిండా ఏడేళ్ళు లేవు. బ్రతికినంత కాలం బలంగా పనిచేయాల్సిన గుండె-వాడి బాల్యంలోనే బలహీనమై పోయింది. వాడి మందులకే నెలకు వెయ్యిరూపాయలౌతున్నాయి. డబ్బు అవసరాలు ఆకలిగొన్న సింహాల్లా అతన్ని చీల్చుకు తింటున్నాయి.

పెద్ద శబ్దం చేస్తూ లారీ ఒకటి దూసుకెళ్ళింది. బాగా పాత లారీలా ఉంది. డొక్కైపోయినా, తన యజమాని డొక్క నింపడానికి జవజీవాల్ని పోగుచేసుకుని పరుగు పెడ్తోన్న ముసలి ఒగ్గులా ఉంది. అది వదిలిన దట్టమైన పొగ-రమేష్ మొహాన్ని మేఘంలా కప్పేసింది. దాంతో పాటు దగ్గుతెర కమ్మేసి వూపిరాడలేదు. చేత్తో పొగని తరిమేసే ప్రయత్నం చేస్తూ, "ఛీ-ఎదవ బతుకు ఈ దుమ్మూ, ధూళీ, పొగా... ఇవి తిని తాగి బతుకుని బుగ్గిచేసుకుంటున్నా రెండు పూటలా ఇంత తిండి దొరకటం కనాకష్టంగా ఉంది.'' అని తిట్టుకుంటున్నాడు.

"ధడ్'' మంటూ ఏదో పడినచప్పుడు క్రీచుమంటూ... బ్రేకులు బావురు మన్న ఏడుపు శబ్దం...

రమేష్ అలర్ట్ అయినాడు. తనకు బాగా పరిచయమైన చప్పుడది. తను ఆశగా ఎదురు చూస్తున్న శబ్దం, అదే. యాక్సిడెంట్ జరిగినపుడు వచ్చే శబ్దం... బలంగా బ్రేకుల్ని నొక్కటం వల్ల వచ్చే శబ్దం... పొగవల్ల సరిగ్గా కన్పించక బూత్ నుంచి



బైటికొచ్చి రోడ్డు వైపు చూశాడు. అరఫర్లాంగు దూరంలో ఉన్న పెట్రోల్‌బంకుకు ఎదురుగా ఓ లారీ ఆగి ఉంది. దాని చక్రాల కింద అడ్డదిడ్డంగా పడివున్న స్కూటర్... కొద్దిగా అవతలగా పడివున్న మనిషి శరీరం... పెట్రోల్ బంకులోని సిబ్బంది అటువైపుకు పరుగెత్తుతున్నారు.

రమేష్‌లో విద్యుత్తులా చైతన్యం... పరుగెత్తినంత వేగంగా ఫోన్ దగ్గర కెళ్ళి ఓ నెంబర్ డయల్ చేసి వివరాలు చెప్పాడు.

అరగంట గడవక ముందే సైరన్ మోగించుకుంటూ అక్కడో అంబులెన్స్ వచ్చి ఆగింది.

"హమ్మయ్య! నా చేతికి వెయ్యిరూపాయలు వచ్చినట్లే" అప్పటి వరకూ గోతికాడ నక్కలా ఎదురుచూసిన రమేష్ ఆనందాతిశయంతో అంబులెన్స్‌ను సమీపించి నిర్ఘాంతపోయాడు.

అది అనుపమా హాస్పిటల్ వాళ్ల అంబులెన్స్ మరి తను ఫోన్ చేసిందేమో అనురాధ హాస్పిటల్‌కు.

అతనికి నోరెండిపోయింది. దుఃఖం వచ్చింది ఇదెలా జరిగింది? తనకూ అనురాధ హాస్పిటల్ వాళ్లకూ మధ్య కదా ఒప్పందం కుదిరింది? మధ్యలో అనుపమా హాస్పిటల్ ఎక్కడనుండి వూడిపడింది?

ఆ హైవే మీద రమేష్ ఎస్టీడీబూత్ ఉన్న ప్రాంతం యాక్సిడెంట్ కార్నర్. ఎక్కువగా మోటారు వాహనాల ప్రమాదాలు అక్కడే ఓ ఫర్లాంగు అటూ ఇటూగా జరుగుతుంటాయి.

రమేష్ తన కొడుకు ట్రీట్‌మెంట్‌కోసం ఓసారి అనురాధ హాస్పిటల్‌కి వెళ్లాడు. నాలుగు రోజుల కుర్రవాణ్ణి ఇన్‌పేషంట్‌గా చేర్చుకుని ఇంటికి పంపేముందు నాలుగువేల బిల్ చేతిలో పెడితే లబోదిబోమన్నాడు. తను యస్టీడీ బూత్ నడుపుకునే చాలా చిన్నా చితకా మనిషినీ తను అంతంతలావు బిల్లులు కట్టలేననీ మొరపెట్టుకున్నాడు.

## మారతా!

"నేను ఉన్నదున్నట్టు మాట్లాడేస్తాను. బహుశా అదే ఇండస్ట్రీలో పదిమందికీ నన్ను దూరం చేస్తోంది.

వెనుక, చాటుగా మాట్లాడుకోవడం నాకు చేతగాదు. అది మాస్లీగా వుండదు కూడా. అయితే నా పద్ధతి మార్చుకోదలచుకున్నాను. అసలు మాట్లాడ్డమే తగ్గించుకుందామనుకుంటున్నాను. 'వర్క్ మోర్ టాక్‌లెస్' పాటించాలనుకుంటున్నాను" అన్నాడు అక్షయ్‌ఖన్నా సీరియస్‌గా.

(ఈ మాట కాస్త ప్రసన్నంగా చెప్పచ్చు కదా!)

"అంతంత బిల్లులు కట్టలేని వాడివి ఇంతింత పెద్ద ఆస్పత్రికి ఎందుకు అఘోరించావు? ఏ ప్రభుత్వాస్పత్రిలోనో పడి ఏడ్వలేకపోయావూ" అంటూ మొరిగిన ఆ ఆస్పత్రి యజమానికి రమేష్ ఎస్టీడీ బూత్ ఎక్కడుందో తెలిశాక మెరుపులా ఓ ఆలోచన తట్టింది.

యాక్సిడెంట్ కేసుల్లో లక్షలకు లక్షలు బిల్లులు చేసి రెండు చేతులా సంపాదించవచ్చని ప్రతి హాస్పిటల్ యాజమాన్యానికీ తెలుసు. ఇన్సూరెన్స్ బిల్లులో తొంభైశాతమో లేక మొత్తమో అప్పనంగా నొక్కేసి పదోపరకో పేషంట్ చేతిలో పెడ్తేసరి. అందుకు రమేష్‌తో అతనో ఒప్పందానికొచ్చాడు. యాక్సిడెంట్ జరిగిన వెంటనే సమాచారం అందచేస్తే అతని చేతిలో వెయ్యిరూపాయలు అక్షరాలా వెయ్యిరూపాయలు పడ్తాయి. పేషంట్ మొదట తమ అంబులెన్స్‌లోపడి ఆ పై తమ ఐడియాలో ధబాల్న పడతాడు. వాడికొచ్చే ఇన్సూరెన్స్ సొమ్ము కాంపన్‌సేషన్ సొమ్ము చేసే అదృష్టం తనకు పడ్తుంది.

ఆ విధంగానే ఈ మధ్య రమేష్ పుణ్యమా అంటూ నెలకు ఒకటి రెండు యాక్సిడెంట్ కేసులు తగిలి అనురాధ హాస్పిటల్ ఆర్థిక పరిస్థితి అద్భుతంగా ఉంటోంది.

ఓ ఇరవై రోజుల క్రితం ఇలానే రమేష్‌నుంచి ఫోన్ అందుకుని అక్కడికెళితే పేషంట్ స్పృహలోనే

## ఓన్లీ యాక్టింగ్

హరిహరన్ సంగీత సాగరంలో వినూత్న ప్రక్రియలు, ప్రయోగాలు చేస్తున్న మధురగాయకుడు. కానీ, తాజాగా ఓ తమిళ చిత్రంలో 'కుష్బూ' అభిమానిగా నటిస్తున్నాడు.

విశేషమేమిటంటే ఈ సినిమాలో కేవలం నటుడిగా మాత్రమే కనిపిస్తానంటున్నాడు. మ్యూజిక్ విషయానికొచ్చే సరికి "ఈ సినిమా వరకు అయ్ డోంట్ నో మ్యూజిక్." అనేశాడు. అంటే 'యాక్టర్'గా ప్రూవ్ చేసుకుందామనా? లేదా తనలో గాయకుడికి కొంతకాలం పాటవిడుపు ఇద్దామనా?

ఉన్నాడు [illegible] అతడు వస్తున్న [illegible] పేషంట్ కదా ఎందుకయినా మంచిది సెల్‌ఫోన్తో వాళ్ళింటికి ఫోన్ చేయించి అనురాధ హాస్పిటల్‌కి వెళ్తున్నట్లు చెప్పించారు.

ఆ డాక్టర్‌కి అనుమానంగానే ఉంది. అతను భయపడినట్టే హాస్పిటల్‌కు చేరేలోపలే పేషంట్ 'హరీ' అన్నాడు. పేషంట్ బతికే ఉన్నాడన్న రుజువుకోసం సెల్‌ఫోన్లో పేషంట్ చేత మాట్లాడించిన డాక్టర్ తన తెలివికి తనే మురిసిపోయి ఆ శరీరాన్ని ఆపరేషన్ థియేటర్‌కి తరలించి రెండు మేజర్ సర్జరీలు జరిపాడు. పేషంట్ బంధువులొచ్చాక "ఆపరేషన్ సక్సెస్ ఫుల్ అయినా కొన్ని గంటలు అబ్జర్వేషన్‌లో ఉంచాలి. దేవుడిపైన భారం వేయండి" అని చెప్పి మరికొన్ని గంటలు గడిచాక సార్ దేవుడికి దయలేదు. మాశాయశక్తులా పోరాడినా కాపాడలేకపోయాం" అంటూ బాధని నటించి లక్షరూపాయల బిల్లు వాళ్ళ చేతుల్లో పెట్టి శవాన్ని డబ్బుతో బార్టర్ సిస్టంతో బదిలీ చేశాడు.


ఇపుడు రమేష్ నుంచి ఫోన్ రాగానే ఆఘమేఘాల మీద బయల్దేరారు. ఎటొచ్చీ అనుపమా హాస్పిటల్స్ అంబులెన్స్ వచ్చిన రెణ్ణిమిషాల తర్వాత స్పాట్‌కి చేరుకోగలిగారు.

అనురాధ హాస్పిటల్ అంబులెన్స్ చూశాక రమేష్‌కి పోయిన ప్రాణం తిరిగివచ్చినట్లయింది.

కానీ ఒక పేషంట్‌ను తీసుకెళ్ళడానికి రెండు అంబులెన్సులు రావటంతో అయోమయ పరిస్థితి ఏర్పడింది.

స్ట్రెచర్‌ని పేషంట్ పక్కన పెట్టి అతన్ని చెరో వైపూ పట్టుకుని ఎత్తబోతున్న మేల్ నర్సులవైపు అనురాధ హాస్పిటల్ డాక్టర్ గుడ్లురిమి చూశాడు.

"ఆ పేషంట్ కోసమే మేము నలభై కిలోమీటర్లు ప్రయాణించి వచ్చింది. మీరెనక్కి వెళ్ళిపోండి.



పేషంట్‌ని మాకు వదిలేయండి" అని హెచ్చరించాడు.

"మేము ప్రయాణించాం నలభైకిలో మీటర్లు మీకంటే ముందొచ్చింది మేము. పేషంట్ మా హాస్పిటల్‌కి చెందుతాడు". అన్నాడు అనుపమ హాస్పటల్ డాక్టర్.

"గత ఆర్నెల్లనుంచి ఇక్కడ ఏ యాక్సిడెంట్ జరిగినా మేం వచ్చి పేషంట్స్‌ని తీసుకెళ్తున్నాం... మిమ్మల్ని మొట్టమొదటిసారి చూస్తున్నానిక్కడ... ఈ ప్రాంతం మాది మీకిక్కడి పేషంట్స్ మీద ఏ రకమైన హక్కులేదు."

"ఈ ఏరియాను మీకు ధారాదత్తంచేస్తూ ఎవరైనా బాండ్ పేపర్ రాసిచ్చారా? మీ స్వంత ఆస్తి అనుకుంటున్నారా ఈ రోడ్డుని? ఇది గవర్నమెంటు వాళ్ళ రోడ్డు... పేషంట్ పైన మీ కెంత అధికారం ఉందో మాకూ అంతే అధికారం ఉంది. మేం మీలా పేషంట్‌ని బట్ట పిండినట్లు పిండి పిప్పిచేయం."

"అబ్బో సేవాశ్రమమా మీ హాస్పిటల్? మొన్ననేగా పిల్లలు లేని దంపతులకు ఆశ కల్పించి లక్షలు పిండుకుని కడుపొచ్చిందని ఫాల్స్‌రిపోర్ట్ తెప్పించి మూణ్ణెల్ల తర్వాత అబార్షన్ అయిందని నమ్మించి మరో ప్రయత్నం చేస్తే తప్పకుండా నిలుస్తుందని ఒప్పించి ఇలా అన్ని రకాలుగా వాళ్ళని దోచుకున్నారు! మీరెన్నెన్ని ఘోరాలు చేసి సంపాదిస్తున్నారో మాకు తెలియదనుకోకండి."

"మేం మీలా శవాల మీద ఆపరేషన్లు చేయటం లేదు. పేషంట్ ఇంకా బతికే ఉన్నాడని బంధువుల్ని నమ్మించి ఐసియాని మార్చురీ కింద మార్చేసి దోచుకోవడంలేదు."

"మా హాస్పిటల్‌ని ఏమైనా అన్నావంటే పుచ్చెలు ఎగిరిపోతాయ్."

"మా హాస్పిటల్‌ని తప్పుపట్టావంటే పళ్ళు రాలిపోతాయి."

వాళ్ళిద్దరూ కలబడేందుకు సిద్దపడ్డారు.

పేషంట్‌ని లేపబోతున్న అనురాధ మేల్ నర్సులపైన అనుపమ హాస్పిటల్ మేల్ నర్సులు విరుచుకుపడ్డారు.

"పేషంట్‌ని ముట్టుకుంటే కాళ్ళిరగ్గొడతాం" అన్నారు.

"ఎవరివి! పేషంట్‌వా? మీరంతటి ఘనులే... కాలికేదో దెబ్బతగిలిందని వస్తే మందిస్తే తగ్గిపోయేదానికి మేజర్ ఆపరేషన్ చేసి చివరికది సెప్టిక్ అయ్యి కాలు తీసేసిన వైనం విజయవాడ మొత్తం గుప్పుమనలేదా?"

"మీ దోపిడీ గురించి ఎవరికీ తెలియదనుకుంటున్నారా? ఓ పేషంట్ తలనొప్పని వస్తే కళ్ళద్దాలు ఇస్తే సరిపోయేదానికి సీటిస్కాన్‌లు చేయించి డబ్బు దోచుకున్న దొంగలు మీరు. కడుపు నొప్పని వస్తే అపెండిసైటిస్ అని భయపెట్టి పొట్టకోసి కుట్టేసి ఆపరేషన్ చేశామంటూ వేలకువేలు దొబ్బిన దగుల్బాజీలు మీరు."


"మమ్మల్ని దొంగలంటావా? మీరు దళారులు... రిక్షావాళ్ళకు కమీషన్లిచ్చి పల్లెటూరి పేషంట్లను రప్పించుకునే దుర్మార్గులు... పెళ్ళికి పిల్చినట్లు 'సుస్వాగతం' అంటూ హాస్పిటల్ బయట ఆ బోర్డేమిటి మీ పిండాకూడు... పేదవాళ్ళ అజ్ఞానాన్ని, డబ్బున్నోళ్ళ భయాన్ని సొమ్ముచేసుకుంటున్న గజదొంగలు మీరు..."

వాళ్ళుకూడా జుట్లు పట్టుకుని కొట్టుకోడానికి సమాయత్తమైనారు.

అక్కడయాక్సిడెంట్ జరిగిన భీభత్సవాతావరణానికి తోడు రెండు హాస్పిటళ్ళ సిబ్బంది మధ్య యుద్దవాతావరణం నెలకొంది.

ఫస్ట్‌ఎయిడ్‌కి వాడే కత్తెరల్ని, బ్లేడుల్ని ఆయుధాలుగా మలుచుకుని దొమ్మీకి దిగిపోవడానికి సిద్దమై పోతున్నారు.

బలమైన గాయాలు తగిలి వళ్ళంతా రక్తంతో తడిసి పోయి - చావుకి అతి సమీపంగా పడి




### పాయసం పద్యాలు

**ద్వైతం!**

యవ్వనం భ్రమరం
అదో స్వాప్నిక జగత్తు!
వృద్ధాప్యం సమరం
అదో పొంచిన విపత్తు!

**శృంగారం వివా...!**

శృంగారం లేని బ్రతుకు
ఉప్పులేని పప్పు మెతుకు!

**లే!**

మెత్తదనం వద్దు
గిత్తలాగ బ్రతుకు
పాత చెత్త వద్దు
కొత్తదనం వెదుకు!

**(ప్ర) బంధం!**

మల్లెపూవు గంధం
మగువు చూపు బంధం
జీవితమే ప్రబోధం
యవ్వనమే ప్రబంధం!

- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

విలవిల్లాడుతున్న పేషంట్ పరిస్థితి దయనీయంగా ఉంది.

అప్పటికి యాక్సిడెంట్ జరిగి గంట దాటి పోయింది. కొద్దికొద్దిగా స్పృహలో కొచ్చిన పేషంట్ మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నాడు. అతని నోటినిండా రక్తం వూరుతోంది. మాట పెగలటం లేదు. అతి కష్టంమీద చేతులు ఒకచోట చేర్చి దండం పెడ్తున్నాడు. అతనికి తను చనిపోవడం ఖాయమని భయమేస్తోంది. ఏ పుణ్యాత్ముడో హాస్పిటల్‌కి తీసుకెళ్తే తను బతకొచ్చన్న ఆశ ఉంది.

మనుషులు కళ్ళకు మసకమసగ్గా కన్పిస్తున్నట్లే అతని ఆలోచనలు కూడా బూజర బూజరగా బ్లర్ అయి తేలిపోతున్నాయి. ఎవరెందుకు అరుచుకుం టున్నారో తనని ఎందుకు ఆస్పత్రికి తీసుకెళ్ళటం లేదో అతనికి అర్థం కావటంలేదు. అసలు తను బతికే ఉన్నాడా? అన్న అనుమానం... నొప్పి తెలుస్తోంది. నడుం విరిగిందా? తల పగిలిందా? గాయాలనుండి రక్తం స్రవించి జిగటజిగటగా తగుల్తోంది.

"అయ్యా! నన్ను బ్రతికించండి నన్ను రక్షించండి మీకు దండం పెడ్తాను ఎవరైనా హాస్పిటల్‌కు తీసుకెళ్ళండి" అని చెప్పాలనుకున్నాడు... నోట్లోంచి మాటలకు బదులు రక్తపు బుడగలు బైటికి వచ్చాయి. గుండెల మీద

[illegible]

[illegible] వ్యక్తికి [illegible] కలిగింది.

"ఎవరో ఒకరు తొందరగా పేషంట్‌ని హాస్పిటల్‌కు తీసుకెళ్లండి. మీలో మీరిలా వాదులాడుతూ కూచుంటే పేషంట్ చచ్చిపూరుకుంటాడు. ఇప్పటికే చాలా రక్తం కారింది" అన్నాడు.

"పేషంట్ చచ్చినా వాళ్ళకేం పర్లేదు... శవాన్ని అడ్డం పెట్టుకుని బిజినెస్ ఎలా చేయాలో వాళ్ళకు బాగా తెలుసు. హృదయం లేని రాక్షసులు వాళ్ళు అన్నారు అనుపమ హాస్పిటల్ సిబ్బంది.

"మీరసలు మనుషులేకాదు మృగాలు మీకసలు మనసనేదేలేదు బండరాళ్ళు. పేషంట్ గిలగిలా కొట్టుకుంటున్నా జాలనేదే లేకుండా అరగంటపైగా మాతో పోట్లాడుతున్నారు... ఇప్పటికైనా వదిలేయండి. పేషంట్‌ని మేము తీస్కెళ్తాం" అన్నారు అనురాధ హాస్పిటల్ సిబ్బంది.

"వీల్లేదు మేము తీస్కెళ్తాం"

"కాదు మేమే"

మరలా వాగ్యుద్ధం ప్రారంభమైంది.

రమేష్‌కి అసహనంగా ఉంది. తనకు రావాల్సిన వెయ్యిరూపాయలు రానందుకు కోపంగా కూడా ఉంది. ఇంతకు ముందెప్పుడూ ఇలా జరగలేదు. ఫోన్ చేశాక అంబులెన్స్ రాగానే మొదట తన చేతిలో వెయ్యిరూపాయలున్న కవరు పెట్టాక పేషంట్ దగ్గరకెళ్ళేవారు.

తన డ్యూటీతను చేశాడు. మరో అంబులెన్స్ రావటంలో తన ప్రమేయం ఏమీలేదు. ఒప్పందం ప్రకారం తనకు వెయ్యిరూపాయలు రావాల్సిందే.

అనురాధ హాస్పిటల్ డాక్టర్ని పక్కకు పిలిచి, "నా డబ్బులు నాకివ్వండి" అని అడిగాడు.

"ఏ డబ్బులు?"

"మీకు ఫోన్ చేశానుగా... నాకు రావాల్సిన వెయ్యిరూపాయలు ఇచ్చేయండి."

"పేషంట్‌ని మాహాస్పిటల్‌కు తీసుకెళ్తేనే కదా మాకు లాభం వచ్చేది. అందుగ్గాను కమీషన్ కింద నీకు డబ్బులిస్తాం. అంతే గాని పేషంట్ ఇప్పుడు ఎవరి హాస్పిటల్‌కు వెళ్తాడో తెలీని పరిస్థితిలో నీకెలా డబ్బులిస్తాను?"

"నాకదంతా తెలీదు. మన ఒప్పందం ప్రకారం యాక్సిడెంట్ జరిగిన వెంటనే నేను ఫోన్ చేశాను. కాబట్టి నాకు రావాల్సిన వెయ్యిరూపాయలు మీరివ్వాల్సిందే."

"అసలు అనుపమ హాస్పిటల్ వాళ్ళకు కబురెలా అందింది?

వాళ్ళకూ నువ్వే చెప్పావా? ఇద్దరినుంచి కమీషన్ కొట్టేయాలని ప్లానా?"

## నీటి జంతువా? నేల జంతువా?



సాధారణంగా మానవులు, గుర్రాలు, కోతులు వంటి స్తన్య ప్రాణుల ఊపిరితిత్తుల బయటి పయుపొర ద్రవపదార్థం నిండి ఉన్నచోటు ఉంటుంది.

దీనిని ఇంగ్లీషులో ప్లూరల్ కావిటీ అంటారు. ఏనుగులకి మాత్రం ఈ ప్లూరల్ కావిటీ ఉండదు!

ఎందుకని?

ఈ ప్రశ్నకి జాన్‌వెస్ట్ అనే శాస్త్రజ్ఞుడు (శాన్‌డీగోలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందినవారు) ఒక సమాధానం చెబుతున్నారు.

ఏనుగులకి ప్లూరల్ కావిటీ బదులు ఆస్థానంలో ఖాళీ స్థలాలు చిన్న చిన్నవి ఎన్నో ఉంటాయి.

ఏనుగులు నీటికింద ఈదుతూ వెళ్ళినప్పుడు నీటి వత్తిడి అధికం అవుతుంది. ప్లూరల్ కావిటీలో ద్రవపదార్థం (రక్తంతో సహా) ఉంటే ఆ ద్రవ పదార్థం మీద వత్తిడి రక్తనాళాలకి హాని కలిగించగలదు. అలాగ కాకుండా చిన్నచిన్న ఖాళీస్థలాలు ఎన్నో ఉంటే నీటి వత్తిడి (లేదా పీడనం) తట్టుకునే శక్తి ఉంటుంది. జాన్‌వెస్ట్ పయిన చెప్పిన వివరణ ఇవ్వటమే కాదు. అసలు ఏనుగులు జలంలో జీవించే జంతువుల నుంచి పరిణామ క్రమంలో ఉత్పత్తి అయ్యాయని అంటున్నారు.

ఏనుగుల భ్రూణాలలో" నెఫ్రోస్టోమ్"లు అనబడే మూత్రపిండాలకి సంబంధించిన నిర్మాణాలు ఉంటాయి. ఇవి చేపలవంటి వెన్నెముక కల నీటి ప్రాణులలో కూడా ఉంటాయి. కాని నేల మీద జీవించే వాటిలో ఉండవు! (న్యూసయింటిస్ట్ పత్రిక రచన ఆధారంగా)

❀

ఆ మాటకు రమేష్ ఖంగుతిని డిఫెన్స్‌లో పడ్డాడు.

"నేను చెప్పలేదు-పెట్రోల్ బంకులోని కుర్రాడెవరైనా ఫోన్ చేశాడేమో"

"నీకెలా తెలుసు?"

"ఇందాక ఒక మేల్‌నర్స్ వెళ్ళి పెట్రోల్ బంకులోని అబ్బాయికి కవరు ఇవ్వడం నేను చూశాను." అబద్ధం చెప్పాడు వాళ్ళిచ్చారు కాబట్టి తనకూ ఇవ్వాలనే రూలు వర్తిస్తుందన్న ఆశతో...

"వాళ్ళిస్తే ఇవ్వనీ... నేనివ్వను."

"ఎలా ఇవ్వరో నేనూ చూస్తాను."

"ఏం చేస్కుంటావో చేస్కోపో"

"ఇకనుంచీ నేను ఫోన్లు చేయను"

"మానెయ్ - నువ్వుగాక పోతే మరో గన్నాయిగాడు. ఇలాంటి పనులకు కోఅంటే కోటిమంది.

"అంతేనా"

"అంతే"

విజయవాడలో ఉన్న తన కూతుర్ని, అల్లుణ్ణి చూసుకుని కార్లో హైద్రాబాద్‌కి తిరిగి వెళ్తున్న డా॥ రఘు యాక్సిడెంట్ జరిగిన చోటికి రాగానే కారుదిగి విషయం ఏమిటో క్షణాల్లో గ్రహించాడు.

అతనికి హైద్రాబాద్‌లోని అమీర్‌పేటలో స్వంత హాస్పిటల్ ఉంది.

పేషంట్ పరిస్థితిని అంచనా వేశాడు. అక్కడినుంచి హైద్రాబాద్ ప్రయాణం నాలుగ్గంటలు పట్టుంది. మనిషి అన్ని గంటలూ బ్రతికే ఉంటాడా లేదా అని బేరీజు వేసుకున్నాడు. పేషంట్ పక్కన కూచుని ప్రాథమిక పరీక్షలు చేశాడు. గుండె, వూపిరితిత్తులు పరీక్షించాడు.

నాలుగ్గంటలు వరకు వైద్యసహాయం లేకున్నా బ్రతికేలానే ఉన్నాడు. ఓ వేళ పోతేనో? అప్పుడు ఏం చేయాలో ఆలోచించుకోవచ్చునుకున్నాడు. బంధువులొచ్చేలోపల పేషంటో లేక అతని శవమో ఆపరేషన్ థియేటర్‌లోపల ఉండేట్లు జాగ్రత్త పడితే చాలనుకున్నాడు.

పేషంట్‌ని తను తీసుకెళ్ళటం వల్ల లాభం తప్ప నష్టం ఉండదని నిర్ధారణకు వచ్చాక, తన విజిటింగ్ కార్డు అక్కడి పోలీసులకిచ్చి, వారి సహాయంతోనే పేషంట్‌ని కారు వెనకసీట్లో చేర్పించాడు.

వలభై కిలోమీటర్ల దూరంలో విజయవాడ ఉండగా అక్కడ ఇసుకేస్తే రాలనన్ని హాస్పిటళ్ళుండగా రెండువందల కిలోమీటర్ల దూరంలో ఉన్న హైద్రాబాద్‌కి పేషంట్‌ని తీసుకెళితే మధ్యలో ఏమైనా జరక్కూడనిది జరిగితే పేషంట్ పరిస్థితి ఏమిటి? అని ఎవరైనా అడిగే అవకాశం వ్యవధి ఇవ్వకుండా కారు స్టార్ట్ చేశాడు.

హైద్రాబాద్ వైపుకు దూసుకుపోతున్న ఆ కారు వెనక సీటులో రక్తం ఓడుతూ, పడుకుని ఉన్న ఆ పేషంట్ డాక్టర్ రఘు కళ్ళకి వంద రూపాయల నోట్లు గుత్తులుగుత్తులుగా పూసిన పూలచెట్టులా కన్పించాడు.

❀